నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 12
ఆగస్టు 2025

బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడుతోంది

పవర్ పాయింట్ ప్రజెంటేషన్లలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గ ప్రసాద్

ఖమ్మం, ఆగష్టు 11(నినాదం): దేశవ్యాప్తంగా బిజెపి ఎలక్ట్రోరల్ మోసాలకు పాల్పడి నియంతలాగా ఎవరు వస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలం సంజీవరెడ్డి భవన్లో పవర్ ఆఫ్ ప్రజెంటేషన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఈ అంశాన్ని క్షేత్రస్థాయికి తీర్కుకెళ్తామని. ఇప్పటికే లోక్ సభలో ప్రతిపక్ష నేత మా రాహుల్ గాంధీ బీజేపీని, ఎన్నికల సంఘాన్ని తూర్పారబడుతున్నరు ఈ విషయ నేపథ్యంలో పార్టీ కేడర్ తోపాటు ప్రజ లకు కూడా దీనిపై అవగాహన కల్పించాలని టీపీసీసీ సూత్రప్రాయం గా నిర్ణయించింది. త్వరలోనే ఏఐసీసీ నుంచి అందే మార్గదర్శకాల ప్రకారం టి పి సి సి ఆదేశాల మేరకు కార్యాచరణ రూపొందిస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ జిల్లా ముఖ్య నేతలు తెలిజేసినారు.ప్రజెంటేషన్లు.. శిక్షణ తరగతులు. బీజేపీ ఓట్ల చోరీకి ఎలా పాల్పడుతోందన్న అంశాన్ని టి పి సి సి ఆదేశానుసారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ప్రజలకు వివరించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ భావిస్తోంది. ఇందుకోసం టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అసెంబ్లీ నియోజకవర్గ, మండల స్థాయిల్లో ఎలాంటి కార్యక్రమాలను రూపొందించాలన్న విషయమై కసరత్తు చేస్తోంది. ప్రజెంటేషన్లకు తోడు కొత్త ఓటర్ల నమోదు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టి పి సి సి ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలకు శిక్షణ తరగతులు నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. ఓటర్ల సమోదు కార్యక్రమం పూర్తయ్యాక ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో డిజిటల్ ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘానికి ఎక్కడికక్కడ విజ్ఞప్తులు చేయడం ద్వారా వెంటనే ఓటరు జాబితాను పరిశీలించే అవకాశం ఉంటుందని భావిస్తోంది. అందుకు అనుగుణం గా కార్యాచరణ చేపట్టనుంది. 'బీజేపీ ఎలక్టోరల్ మోసాలకు పాల్పడి గెలుస్తోందనే విషయం అందరికీ తెలుసు. అయితే ఈ అంశాన్ని ఏ రాజకీయ పార్టీ కూడా సీరియస్ గా తీసుకోలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ దీనిపై కొట్లాడదామని నిర్ణయించుకున్నారు. ఆయనకు మద్దతుగా టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యక్రమాలు తీసు కోవాల్సి ఉంటుంది. ఖచ్చితంగా బీజేపీ సాగిస్తున్న ఎలక్టోరల్ మోసాలను ప్రజలకు వివరిస్తాం'అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ముఖ్య నేతలు వెల్లడించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజెంటేషన్ ప్రదర్శన: ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ గారు ఢిల్లీలో ఇచ్చిన ప్రజెంటేషన్ ను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ అనువదించి శ్రేణులకు వివరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారా యణ, కొండబాల కోటేశ్వరరావు, మేయర్ నీరజ, కార్పొరేటర్లు, నియోజవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 11, (నినాదం): నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరు గుపరిచేందుకు అందరూ సమి ష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పా టు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. హరీష్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాద య్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఉప వైద్యాధికారి డా. అనిత లతో కలిసి హాజరై విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగు లను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 58 వేల 480 మంది పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రలు అందించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని, 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించ డం జరుగుతుందని తెలిపారు. జిల్లా లోని 930 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠ శాలలు, కళాశా లలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచా యతీ ఇతర సంబంధిత శాఖల సమ న్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపా రు. నులి పురు గుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లలను పోషణ మెరుగుపడుతుం దని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశా లలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించా లని, 1-3 వయసుగల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్స రాలలోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు.

సైబర్ మోసాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) సైబర్ మోసాలకు పాల్పడుతున్న హర్యానా రాష్ట్రానికి చెందిన మొహమ్మద్ తౌఫిక్ (30) ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు కౌటాల సీఐ బి. సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల సర్కిల్ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను సీఐ వెల్లడించారు. హర్యానా రాష్ట్రంలోని మేవార్ జిల్లా లోహికాకాల గ్రామానికి చెందిన మొహమ్మద్ తౌఫిక్ అదే రాష్ట్రానికి చెందిన ముబారకాఖాన్, వసీమాఖాన్, అహ్మదాన్, ఇమ్రాన్లతో కలిసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. వీరు ప్రముఖ యూట్యూబర్ హర్షసాయి పేరుతో నకిలీ నంబర్లు, వాట్సప్ ను వాడుతూ ప్రజలకు ఆర్థికసాయం, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి ఫోన్ పే, ఇతర ఆన్లైన్ మాధ్యమాల ద్వారా డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల బెజ్జూరు మండలంలోని సులుగుపల్లి గ్రామానికి చెందిన ఆత్రం సాయికి ఫోన్ ద్వారా హర్యానకు చెందిన మొహమ్మద్ తౌఫిక్ తాను ప్రముఖ యూట్యూబర్ హర్షసాయి అనుచరుడినని నమ్మించి రూ.28వేలు వసూలు చేసినట్లు తెలిపారు. అనంతరం అతని చరవాణి నంబర్ కలవకపోవడంతో మోసపోయానని గుర్తించిన సాయి బెజ్జూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కేసుపై లోతు గా దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని హర్యానాలో పట్టుకున్నట్లు వెల్లడించారు. మిగతా నలుగురి కోసం గాలిసు న్నట్లు తెలిపారు. యువత సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ సంతోష్ కుమార్ సూచించారు. నిందితుడిని పట్టుకోవడంలో శ్రమించిన ఎస్ఐలు సర్తాజ్ పాషా, తేజస్వినీ, కానిస్టేబుల్ వినోద్, సందీప్ లను సీఐ సంతోష్ అభినందించారు.

ప్రమాదకరంగా సిమెంట్ కుండీ

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం): సీసీసీలోని రాయల్ గార్డెన్ నుంచి ఎస్ ఆర్పి3, 3 ఏ గని మార్గంలో రోడ్డుకు ఆనుకొని ఉన్న మిషన్ భగీరథ కోసం ఏర్పాటుచేసిన సిమెంటు కుండీ ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో సింగరేణి కార్మికులు, కార్మికేతరులు, రైస్ మిల్ లకు సంబంధించిన లారీలు నిత్యం రద్దీగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఆదివారం వరంగల్ కు చెందిన చిలువేరు సాగర్ (23)ద్విచక్ర వాహనంపై ఇద్దరు స్నేహితులతో కలిసి రాయల్ గార్డెన్ వైపు బయల్దేరాడు. ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో సాగర్ సిమెంట్ కుండీకి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని మృతికి కారణం సిమెంట్ కుండీ అని పలువురు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మించినప్పుడు అధికారులకు కనిపించలేదా అని పలువురు ప్రశ్నించారు. రోడ్డుకు ఆనుకొని ఉండడంతో యువకుడు మృతి చెందాడని, రోడ్డుకు దూరంగా ఉంటే బ్రతికి ఉండేవాడని పలువురు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిమెంట్ కుండి అక్కడి నుంచి తొలగించాలని స్థానికులు , వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు పైనే మురుగు నీరు ఇబ్బందుల్లో కాలనీవాసులు

ఆసిఫాబాద్, ఆగస్టు 11(నినాదం న్యూస్): మండలంలోని బురుగూడ గ్రామంలోని గాజులవాడ కి వెళ్ళే దారిలో రోడ్డు పైనే వర్షం నీరు నిలిచి ఉండటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,రోడ్డు పై నీరు నిలిచి ఉండటంతో దుర్వాసనతో పాటు దోమల ద్వారా ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు, సీసీ రోడ్డు నిర్మించిన సైడ్ డ్రైనేజ్ లేకపోవటంతో రోడ్డు పైనే నీరు నిల్వ ఉంటుందని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తెలిపారు,వెంటనే అధికారులు వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ లేకుండా తాత్కాలికంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

అల్వాల్, ఆగస్టు 11(నినాదం న్యూస్): భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో జ్వరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని ఉప కమీషనర్ జకీయా సుల్తానా సూచించారు.మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఉప కమీషనర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ మంజుల, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్, శ్రీనివాస్, సానిటరీ సూపర్వైజర్, సిబ్బంది మరియూ కార్మికులు పాల్గొన్నారు. ఉప కమిషనర్ మాట్లాడుతూవీధులు, పార్కులు, పబ్లిక్ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకూడదని ప్రజలకు సూచించారు.అలాగే దోమల నివారణ చర్యల్లో భాగంగా ఆయిల్ స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు తీసుకోవాలని సిబంధిని ఆదేశించారు.తమ ఇంటి వద్ద చెత్త వేయకుండా శుభ్రత పాటించాలన్నారు.

బాధితులు వెంటనే ఆన్ లైన్‌లో ఫిర్యాదు చేయాలి

షెడ్యూల్డ్ కులముల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతి నిధి, ఆగస్టు 11(నినాదం): దళితుల భూములను ఎవరు ఆక్రమించకూడదని, ఆక్రమణ జరిగితే సంబంధిత దళిత బాధితు లు వెంటనే కమిషన్ వెబ్ సైట్ లో ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు చేయ వచ్చని షెడ్యూల్డ్ కులముల జాతీ య కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు. సోమ వారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల సంతోష్ ఫంక్షన్ హాల్ కు విచ్చేసిన కమిషన్ సభ్యులకు కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, మండల తహసిల్దార్ మధుకర్ పుష్పగు చ్చాలు, మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా జాతీయ కమిషన్ సభ్యులు పాత్రికేయులతో మాట్లాడుతూ దళిత భూముల ఆక్రమణకు పాల్ప డితే సంబంధిత బాధితులు కమి షన్ వెబ్ సైట్ లో ఫిర్యాదు చేయ వచ్చన్నారు. షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ ద్వారా దళితు లకు సత్వర న్యాయం జరుగుతుం దని, అణగారిన వర్గాల సంక్షేమం కోసం కమిషన్ కృషి చేస్తుందని తెలిపారు. దళిత బాధితులు అన్యా యానికి గురైన సందర్భంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నా రని, సత్వర న్యాయం అందడం లేదని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ ఆర్టికల్ 338 ద్వారా షెడ్యూల్డ్ కులాల కమిషన్ కు విశేష అధికా రాలను అందించారని, తద్వారా కనగారిన వర్గాలకు ఎలాంటి అన్యాయం జరిగిన కమిషన్ సత్వరమే స్పందించి దళితుల పక్షాన అండగా నిలుస్తుందన్నారు. దళితుల భూములు ఆక్రమణకు గురైనా, ఉద్యోగ పదోన్నతులు, నియామకాల విషయంలో అన్యా యం జరిగినా, వివక్షకు గురైనా బాధితులు జాతీయ కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సివిల్ న్యాయస్థానానికి ఉన్న అధి కారాలు జాతీయ కమిషన్ కు ఉంటాయని తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి భూమికి సంబంధిత ఫిర్యాదులే అధికంగా వస్తున్నాయని, ఈ ప్రాంతంలో ఎక్కువగా లావుని ప ట్టా భూములు ఉన్నందున ఇతరు లు ఆక్రమిస్తున్నారని, ఈ కారణం గా సంబంధిత అణగారిన వర్గాలు కమిషన్ ను ఆశ్రయిస్తున్నారని, ఈ విషయమై గతంలో సమీక్ష సమా వేశం నిర్వహించి జిల్లా అధికారు లకు పలు ఆదేశాలు జారీచేశామ న్నారు. రూరల్ సిఐ కుమార స్వామి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు, ఎస్ఐలు సుధాకర్, సురేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనానికి అదనపు నిధులకోసం వినతి

కాగజ్ నగర్ (నినాదం) : కాగజ్ నగర్లో 55 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనానికి సంబంధించిన బిల్ చెల్లింపులు, పెండింగ్ పనుల కోసం 50 లక్షల అదనపు నిధులు మంజూరు చేయాలని తెలంగాణ దళిత యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల సునీల్ కుమార్, పట్టణ అధ్యక్షులు వేల్పుల ప్రదీప్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ కలిసి సంఘం సభ్యులు వినతిపత్రం సమర్పించారు. భవనం పూర్తయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు.

రహదారి భద్రత అందరి బాధ్యత

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం): రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తో కలిసి వాహనాల తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అతివేగంతో వాహనాలు నడప రాదని సూచించారు. ప్రతి వాహనానికి అన్ని పత్రాలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. రోడ్ ప్రమాదాలు నివారించడానికి నేషనల్ మరియు స్టేట్ హై వే రోడ్ పక్కన ఉన్న షాపులు దూరంగా పెట్టుకోవాలని వారికి తెలియజేశారు.ప్రతి షాపు యజమాని సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం): చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బిజెపి సీనియర్ నాయకుడు రఘునాథ్ పేర్కొన్నారు. సోమవారం రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దండేపల్లి మండలం లింగాపూర్ ప్రభుత్వ మోడల్ పాఠశాల మరియు నస్పూర్ పట్టణం విలేజ్ నస్పూర్ ప్రభుత్వ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులకు స్కూల్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా చదవాలని పేర్కొన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం): ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకా రం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్య మైన విద్యా బోధన అందించాలని కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం వట్టివాగు కాలనీలో గల గిరిజన ప్రాథమిక పాఠశాల, దిశా ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, తరగతి గదులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగిం చాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

కాగజ్ నగర్, (నినాదం) : ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తు న్నామని అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారునేడు సిర్పూర్ మండలం లోని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు మంజూరు పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లా డుతూ నిరుపేదల సొంతంటి కల సాకా రం ప్రజా ప్రభుత్వ యొక్క లక్ష్యం అని. ఇందులో ఎవరైనా దళారులు చేతివాటం ప్రయోగిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తాం అని దళారులను నమ్మి ఎవరు మోస పోవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజల కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ మండల అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ ప్రాంతాల ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్,ఆగస్టు 11(నినాదం న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలను ప్రజలు, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖను నూతన భవనంలోకి మార్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజియన్ మేనేజర్ గిర్మాజీ నాయక్ తో కలిసి పాల్గొని నూతన భవనంలో శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు ప్రజలకు 90 శాతం సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఖాతాదారులు బ్యాంకులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, స్వయం సహాయక సంఘాల వారు బ్యాంకులు అందిస్తున్న రుణ సదుపాయాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరిట ప్రారంభించి మహిళలకు అండగా నిలుస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని మహిళలు తమ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద అనేక వ్యాపారాలు నిర్వహించడం ద్వారా స్వయం సహాయక సంఘాలు బలోపేతం అవుతాయని, బ్యాంకర్లు వివిధ సంక్షేమ పథకాలు ప్రారంభించేందుకు అర్హులైన వారికి రుణ సౌకర్యం కల్పించాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు 1 కోటి 25 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

13తో ముగియనున్న రైతు బీమా గడువు

నినాదం కాగజ్ నగర్ : మండలంలోని వివిధ గ్రామాల్లో కొత్త పట్టా పాస్ బుక్ లు పొందిన రైతులు ఈనెల 13వ తేదీలోగా రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఒక ప్రకటనలు తెలిపారు ఇప్పటివరకు రైతు బీమా చేసుకొని వారు మాత్రమే చేసుకోవాలని అర్హులైన రైతులు దరఖాస్తు ఫారం తో పాటు రైతు పట్టా పాస్ బుక్ లేదా జిరాక్స్ ఎమ్మార్వో డిజిటల్ సంతకమైన డిఎస్ పేపర్ రైతు ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డులతో దరఖాస్తు స్వయంగా పట్టాదారు రైతు సమర్పిం చాలని అన్నారు 18 నుండి 59 సంవత్సరాల వయసు గలవారు అర్హులని ఇప్పటివరకు రైతు బీమా చేసుకున్న నామిని మరణించి ఉంటే కొత్త నామని చేసుకోవచ్చని రైతు బీమా చేసుకున్న రైతు నామిని పేరు ఇంటిపేరు లేదా ఆధార్లో పుట్టిన తేదీ మారినట్లయితే బీమాలో మార్చుకోవచ్చన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 12
ఆగస్టు 2025

పాలస్తీనా ర్యాలీపై బీజేపీ ఆగ్రహం

కలెక్టర్‌కు ఫిర్యాదు చర్యలు తీసుకోవాలని డిమాండ్

పిల్లలను ర్యాలీల్లో వాడటం జాతీయ జెండాకు అవమానం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి, (నినాదం) ఆగస్టు 11: పాలస్తీనా సంఘీభావం పేరుతో ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన ర్యాలీపై బీజేపీ ఘాటుగా స్పందించింది. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో భాజపా నేతలు సోమవారం జిల్లా కలెక్ట్రుకు ఫిర్యాదు చేశారు ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులను అనుమతి లేకుండా పాల్గొని పించడం, జాతీయ జెండాతో పాటు విదేశీ జెండాలను ఊపించడం, మతపరమైన భావజాలాన్ని పిల్లల మదిలో నింపే ప్రయత్నం చేయడం దేశ హితానికి విరుద్ధమని, నిర్వాహకులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదులో ఇటీవల జరిగిన ర్యాలీకి సంబంధించిన అన్ని సంఘటనలను బీజేపీ నేతలు వివరిం చారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవత్వం పేరుతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయటాన్ని ఖమ్మం ప్రజలు ఇక సహించబోరని హెచ్చరిం చారు. గాజా కోసం, పాలస్తీనా కోసం మీరు రోడ్లపై వేల ర్యాలీలు చేస్తారని, కానీ ఖమ్మం ప్రజల బాధలకు మాత్రం ఎప్పుడూ మౌనం వహిస్తున్నారని ఆయన మండిప డ్డారు. 2023లో కాల్పట్టులో జరిగిన దారుణాన్ని గుర్తు చేస్తూ, ఒక హిందూ యువకుడిని ముస్లిం దుండగులు పెట్రోల్ పోసి మంటగలిపి హతమార్చిన సంఘట నపై ఒక్క స్పందన కూడా రాలేదని, రెండు నెలల క్రితం రైల్వే స్టేషన్ వద్ద 50 మంది ముస్లిం యువ కులు టీ స్టాల్ యజమానిపై దాడి చేసిన ప్పుడు కూడా ఎటువంటి ఆందోళన కనిపించలేదని ఆయన ప్రశ్నిం చారు. అదే సమయంలో గాజా కోసం రాత్రిం బగళ్లు ర్యాలీలు, ప్రెస్ మీట్లు, మీడియా కవరేజీలు నిర్వహించగలిగితే, ఇక్కడి ప్రజల బాధలపై మౌనం ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాయి గణేష్ నగర్ లవ్ జిహాద్ కేసు, తుమ్మలగడ్డలో మహిళలపై బెది రింపులు, నరసింహ స్వామి ఆలయం లో దళిత మహిళపై వేధింపులు, ముష్టికుం ట, కోడుమూరులో హిందూ మహిళలపై గంజాయి దాడులు ఈ అన్నీ జరిగినా కూడా మానవత్వం పేరుతో గొంతు విప్పిన వారంతా మౌ నమే వహించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశ సైనికుల త్యాగాలను గుర్తు చేసే ఆపరేషన్ సింధూరు విజయోత్సవ ర్యాలీలో కూడా ఈ నేతలు కనబడకపోవడం వారి అసలు మన సును బహిర్గతం చేస్తోందని వ్యాఖ్యానిం చారు. కాశ్మీర్‌లో మతం పేరుతో 27 మంది హిందువులను ఉగ్రవాదులు హతమార్చిన ఘటనపై కూడా ఈ నాయకులు నోరు విప్పకపోవడం ద్వం ద్వ వైఖరికి నిదర్శనమని, మతం చూసి మానవత్వం అమ్ముకొనే ఈ మాయా జాలం ఇక చెల్లదని జాతీయ సమస్యల పై మౌనం పాటిస్తూ గాజా కోసం గొం తు విప్పడం ప్రజలను మోసం చేయ డమేనని అయన పేర్కొన్నారు. అనం తరం ఖమ్మం నగర ఎసిపి రమణ మూర్తికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. గంటేల విద్యాసాగర్, సన్నీ ఉదయ ప్రతాప్, దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్ పాల్గొన్నారు.

వీరునాయక్ మరణం తీరని లోటు

-కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ఆగస్టు 11 (నినాదం): జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ మరణం తీరని లోటని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వీరు నాయక్ సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. వీరు నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ జిల్లా యంత్రాంగం తరఫున వీరునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వీరునాయక్ నెల రోజులుగా హైదరాబాద్ లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారని తెలిపారు. వీరు నాయక్ నిజాయితీ గల అధికారి అని, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన మంచి అధికారిని కోల్పోయామని అన్నారు. వీరునాయక్ సేవలు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు కలిగించాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన సీఐ వెంకటేశ్వర్లు

మహాదేవపూర్, ఆగస్టు 11(నినాదం): మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎన్ వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ రామచందర్ రావు కరీంనగర్ వన్ టౌన్ కు బదిలీపై వెళ్లారు. భూపాలపల్లి జిల్లా సీసీస్ లో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు మహాదేవపూర్ సీఐ గా బాధ్యతలు స్వీకరించారు.

విద్యుత్ స్తంభాలకు దిమ్మెలు ఏర్పాటు చేయండి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) : వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శనగర్ డబుల్ బెడ్రూం కాలనీలో విద్యుత్ స్తంభాలకు దిమ్మెలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. 27వ బ్లాక్ నుండి 3వ బ్లాక్ వరకు మిషన్ భగీరథ పైపులు వేసేందుకు డబుల్ బెడ్రూం ఇండ్ల పక్కన, విద్యుత్ స్తంభాల మధ్యలో నుండి గోతులు తీయడంతో విద్యుత్ స్తంభాలు కదిలి ఒరిగాయి. 15వ బ్లాక్ దగ్గర ఒక స్తంభం పూర్తిగా వరగడంతో అప్పటికప్పుడు అధికారులు రాళ్లు వేసి సరి చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లు, విద్యుత్ స్తంభాల మధ్య గుంత తీయకుండా బయటి వైపు గోతులు తీస్తే విద్యుత్ స్తంభాలకు ఇబ్బంది లేకుండా ఉండేదని కానీ కాలనీవాసులు అంటున్నారు. ఇలా గోతులు తీయడం వల్ల డబుల్ బెడ్రూం పునాదులు, విద్యుత్ స్తంభాలు కదిలాయి. పెద్ద వర్షాలు కురిస్తే ఉన్న స్తంభాలు కూలిపోయే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 3వ బ్లాకు నుండి 27వ బ్లాక్ వరకు ప్రధాన రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాలకు సిమెంటు దిమ్మెలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఎటువంటి ప్రమాదాలు జరగవని కాలనీవాసులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఇక్కడ నివాసం ఉంటున్న వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలకు సిమెంటుతో దిమ్మెలను ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక) సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్య లపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికా రులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమా నికి ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

ఈవోని సన్మానించిన మార్కండేయ ఆలయ కమిటీ

మేళ్లచెరువు/ హుజూర్నగర్ ఆగస్టు 11 (నినాదం): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటు వంటి శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం ఈవో గా బాధ్యతలు చేపట్టిన నాగేళ్ళ శంబిరెడ్డి ని రేవియేషన్ కమిటీ చైర్మన్ షాగం రెడ్డి శంబిరెడ్డి ని, శివ భక్త మార్కండేయ దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సామిలేటి రంగారావు, కమిటీ సభ్యులు మామిడి. కొండలు, గుంటి.ప్రసాద్,దామెర్ల. అంజి, మామిడి. గణేష్, ఎలగందుల, మధు, చీదిరాల. ఎలమంద, సామిదలేటి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

మిర్యాలగూడ ఆగస్టు 11 (నినాదం): రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఇన్చార్జి సైదా నాయక్ సోమవారం ప్రకటన విడుదల చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి సంబంధించి 2025-26 బీమా సంవత్సరం ఈ నెల 14న ప్రారంభం కానుంది. కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన వారు(05 జూన్ 2025 వరకు భూభారతి లో డిజిటల్ సంతకం అయి ఉండాలి), ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని 18-59 ఏళ్ల రైతులు ఈ నెల11-08-2025తేదీ సోమవారం నుండి 13 వ తేది వరకు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని రైతువేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నేరుగా రైతు దరఖాస్తు చేసుకోవలెను.రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు ఏ విధంగా మరణించినా (సహజ మరణం కూడా), వారి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందుతుంది. ఈ పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది.18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు రైతు బీమాకు అర్హులు.అనగా 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 తేదీ మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే.05 జూన్ 2025 వరకు కొత్తగా పాస్‌బుక్‌లు పొందిన రైతులతో పాటు, గతంలో అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకోని రైతులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించటం జరుగుతుంది . రైతు బీమా చేసుకోవడానికి దరఖాస్తు ఫారం.,రైతు ఆధార్ కార్డు.నామిని ఆధార్ కార్డు. రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 05 జున్ 2025 వ తేదీ వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పేపర్ .ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా మీ నామినీని మార్చలనుకున్న మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తూ ఇవ్వగలరు.దరఖాస్తు ఫారం తప్పనిసరిగా రైతూ ఆఫీస్ కి వచ్చి ఇవ్వవలెను.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు వరం

-లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కోదాడ,ఆగస్టు 11 (నినాదం): సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద కుటుంబాలకు గొప్ప వరం లాంటిదని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొంది న పలువురికి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పంపిణీ చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా కోటి 11 లక్షల 76 వేల రూపాయలు. 312 చెక్కులు బాధితులకు పంపిణీ చేసినట్లుగా తెలిపారు..సామాన్య ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తుందని వెల్లడించారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు...కార్యక్రమంలో.జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి,మోతె మండలం పార్టీ అధ్యక్షుడు కేసర సంతోష్ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాలెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మండలపు శేషు, పాలకి సురేష్, తూమాటి నాగిరెడ్డి ఇర్ల లక్ష్మారెడ్డి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, కొనతం శ్రీనివాస్ రెడ్డి,వట్టికూటి నాగయ్య, సుందరి వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అరెస్టు చేయడం హేయం

-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) : దొంగ ఓట్లను తొలగించాలని సోమవారం ఢిల్లీలో శాంతి యుతంగా నిరసన తెలుపున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లను అరెస్టు చేయడం హేయ మైన చర్య అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరా బాదులోని గాంధీభవన్‌లో ప్రత్యేకంగా నిర్వహిం చిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దొంగ ఓట్లతో అధికారంలోకి బిజెపి వచ్చిందని, వెంటనే దొంగ ఓట్లను తొలగిం చాలని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పది రోజుల క్రితం డిమాండ్ చేశారని అన్నారు. రాహుల్ గాంధీ చేసిన డిమాండ్ నిరాధారమని చేతనైతే నిరూపించాలని బీజేపీ ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందని తెలిపారు. అందుకు స్పందించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు బీహార్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ముంబై తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దొంగ ఓట్ల జాబితాను వారు బహిర్గతం చేశారని చెప్పారు. ఢిల్లీలో దొంగ ఓట్లను తొలగించాలంటూ శాంతియుత మార్గం లో నిరసన చేపట్టగా వారిని అరెస్టు చేయడం దుర్మార్గమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.బీసీ వ్యతిరేక పార్టీ అయిన బీజేపీ బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వడం లేదన్నారు. ఇలాంటి అరెస్ట్ లకు రాహుల్ గాంధీ భయపడే వ్యక్తి కాదని అన్నారు. ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం బిజెపి అని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవుతుందని, అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆయన అన్నారు.గత పదేళ్లలో సంవత్సరానికి 50 ఇందిరమ్మ ఇళ్లు, కొన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ఇంత డిమాండ్ ఉండేది కాదని అన్నారు.హైడ్రా పై అవక్కులు చేవాక్కులు చేసి, కెటిఆర్, హరీష్ రావ్ లు నేడు మాట్లాడడం లేదు ఎందుకని ప్రశ్నించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా, ఆర్టీసీ బస్సుల్లో భాగస్వామ్యం, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు

ప్రశాంతంగా కొనసాగిన గ్రీవెన్స్ డే

-తహసీల్దార్ బండ కవిత

హుజూర్ నగర్ ఆగస్టు 11 (నినాదం): సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎమ్మార్వో ఆఫీస్ లో గ్రీవెన్స్ డే ప్రశాంతంగా కొనసాగినట్లూ తహసిల్దార్ బండ కవిత తెలిపారు. ఉదయం 11 గంటలకు గ్రీవెన్స్ డే ఏర్పాటు కాగా మండల అధికారులు అన్ని శాఖల నుండి హాజరయ్యారు కానీ ఫిర్యాదుదారులు అర్జీలు పెట్టుకోవడానికి తక్కువ సంఖ్యలో వచ్చారు.తహసిల్దార్ కవిత మాట్లాడుతూ గ్రీవెన్స్ డే కి ఫిర్యాదుదారులు అర్జీలు పెట్టుకోవడానికి అందరూ తమ సమస్యలపై ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు.మీడియా మిత్రులు గ్రీవెన్స్ డే పై వార్తలు ద్వారా అందరికీ తెలియపరచాలని ఆమె తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిశీలన

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం): ఆరంభ శూరత్వమే తప్ప ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను గత ప్రభుత్వం ఆచరణ లోకి తీసుకరాలేదని 35 కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన మార్కెట్ గాలి వెలుతురు లేక వెలవెల పోతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మార్కెటింగ్, మున్సిపల్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మూడేళ్లుగా వాడకంలో లేదని విమర్శించారు.కెసిఆర్ ప్రారంభించిన తర్వాత నాలుగు రోజులు మాత్రమే నడిపారని గాలి వెలుతురు సరిగా లేక వ్యాపారులు తిరిగి రోడ్లపై వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు. మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి , జిల్లా మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వాడకంలోకి తేవాలని కోరగా స్పందించిన వారు మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులను సందర్శించాల్సిందిగా తెలిపారు .ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విషయంలో మార్కెటింగ్ శాఖ మున్సిపాలిటీకి ఇబ్బందులు ఉన్నాయని వాటిని సరిచేసుకొని తగిన చర్యలు తీసుకొని వాడుకలోకి తెచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుం దని రెండు మూడు రోజుల్లో కలెక్టర్ కు నివేదిక సమర్పించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఎస్సీ లక్ష్మణ్ గౌడ్, డిఈ రవికుమార్, మార్కెట్ సెక్రటరీ ఎండి ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, కిరణ్ , అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

మంథని ఆగస్టు 11(నినాదం): మంథని మండల వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల లోని విద్యార్థిని, విద్యార్థులకు మంథని (గద్దలపల్లి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సృజన్ ఆధ్వర్యంలో సోమవారం నూలిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా తెలంగాణ గిరిజన సాంఘిక గురుకుల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావే శంలో డాక్టర్ సృజన్ మాట్లాడుతూ విద్యార్థునిలు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించవచ్చు న్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశా మన్నారు. పిల్లల్లో ఎదుగుదలకు అవరోధంగా నిలిచే నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.మంథని మం డల వ్యాప్తంగా15,477 మంది పిల్లలకు నులిపు రుగుల మాత్రలను వేశారన్నారు. ఈ కార్యక్ర మంలో సిహెచ్ఓమేరీ సంపూర్ణ, హెచ్ఓ. శ్రీని వాస్, ఉమాదేవి, ఎంఎల్ హెచ్ పి.శ్రావణి, సూపర్వైజర్లు ఉమాదేవి,సరస్వతి, శ్వేత,ఆశ వర్కర్లు రాధ అనురాధ,రమ,రేవతి, సంధ్య, సిబ్బంది, పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న యువకులు అరెస్ట్

మంథని ఆగస్టు 11 (నినాదం): మహారాష్ట్ర నుండి కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న గంజాయి కలిగి ఉన్న యువకులను అరెస్టు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. సోమవారం మంథని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని మండలానికి చెందిన బండారి అభిషేక్, కొరవీణ రవి సాగర్, కొవ్వూరు అజయ్ కుమార్ అనే వ్యక్తులు ఈనెల 10వ తేదీన మహారాష్ట్రలోని తోర్పు గ్రామానికి వెళ్లి విష్ణు వాగ్నే మరో వ్యక్తి దగర గంజాయి సుమారు 21000 గంజాయి కొనుగోలు చేశారన్నారు. ఈ గంజాయి తో పాటు ఎవరైనా అడ్డు వస్తే బెదిరించడానికి రెండు కత్తులు సైతం తమ వెంట తెచ్చుకున్నారన్నారు. ఈ గంజాయిని మూడు భాగాలుగా విభజించి ఒక్కొక్కరు వారి వద్ద ఉంచుకున్నారన్నారు . నిన్న రాత్రి మహారాష్ట్రలో పడుకొని ఈరోజు ద్విచక్ర వాహనంపై మంథని కి వస్తుండగా గాడిదల గండి వద్ద అనుమాన స్పదంగా కనబడడంతో పోలీసులు ప్రశ్నించ గా వారి వద్ద గంజాయి లభించిందన్నారు. ఈ యువకు ల నుండి రెండు కిలోల సుమారు 50 వేల రూపాయల గంజాయి రెండు కత్తులు మూడు సెల్ ఫోన్లు పోలీస్ లు స్వాధీనం చేసుకున్నారు.

నిస్వార్థసేవే లక్ష్యం

-మడ్డి సాయి కిషోర్ గౌడ్..

-31వసారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న మడ్డి

సుల్తానాబాద్, ఆగస్టు 11 (నినాదం): నిస్వార్థ సేవే తన లక్ష్యమని మడ్డి సాయి కిషోర్ గౌడ్ స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రా మానికి చెందిన లక్ష్మి అనే పేషెంట్ కి ప్రతిమ హా స్పటల్ లో బ్రెయిన్ సర్జరీ ఉండగా వారికి అరుదై న ఓ నెగటివ్ రక్తం అవస రం అని వై కే ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన సాయి కిషోర్ గౌడ్ ప్రతిమ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్‌లో 31వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు.ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు వై కే ఫౌం డేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్ గౌరవ అధ్య క్షులు విజేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ పలువురు సాయి కిషోర్ కి కృతజ్ఞతలు తెలియ జేసారు.

వికలాంగుడి సమస్యపై

స్పందించిన మంత్రి అడ్లూరి

జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం): తన గోడు చెప్పుకోవడానికి ప్రజావాణి కి వచ్చిన ఓ వికలాంగుడిని ఈడ్చి పారేసిన సంఘటన సోషల్ మీడియా వేదికగా పలు ఛానల్స్ చేసిన ప్రచారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చేరింది. సోమవారం సాయంత్రం వ్యవసాయ శాఖపై కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన మంత్రి అక్కడి నుంచే పూర్తి వివరాలు సేకరించారు. నేరుగా మెట్ పల్లి ఆర్డీవో తో ఫోన్లో మాట్లాడిన మంత్రి మీ పరిధిలోని సమస్య అని పూర్తి స్థాయి అధికారాలు మీకు ఉన్నాయని వెంటనే భాదిత గంగారాం న్యాయం చేయాలని ఆదేశాలు జారిచేశారు.

ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

-జాతరలో డిజేల నిర్వహణ నిషేదం

-సీఐ చరమందరాజు

హుజూర్ నగర్ ఆగస్టు 11 (నినాదం): హుజూర్ నగర్ పట్టణంలో త్వర లో జరగనున్న ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా జరుపు కోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని సిఐ చరమంద రాజు కోరారు. సోమవారం స్థానిక సీఐ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 17,18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర 21 వ తేదీన జరగనున్న కనదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..గత ఏడాది మాదిరిగా ప్రణాళిక బద్ధంగా జాతర నిర్వహించాలని సూచించారు..అదే విధంగా రెండు ముత్యాలమ్మ ఆలయాలు ,కనకదుర్గమ

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
12 ఆగస్టు 2025

నులి పురుగుల నివారణకు
ఆల్బెండజోల్ మాత్రలు
కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి,ఆగస్టు 11 (నినాదం): పిల్లల్లో నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కెజిబివి పాఠశాలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు అంగన్ వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాలలో మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. జిల్లాలో 1నుండి 19 సంవత్సరాలలోపు 69, 652 మంది పిల్లలకు మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 20మంది మెడికల్ అధికారులు, నలుగురు ప్రోగ్రాం అధికారులు, అంగన్ వాడి కేంద్రాలు 604, ఆశాలు 415 మంది, మల్టీ పర్పస్ సిబ్బంది 60మంది, 142 మంది ఏఎన్ఎమ్‌లు పాల్గొంటున్నారని తెలిపారు. 11న ఏదేని కారణాలతో మాత్రలు వేయని పిల్లలకు ఈ నెల18వ తేదీన మాప్ అప్ డే ఉంటుందని, ఆ రోజు తప్పనిసరి మాత్రలు వేయాలని సూచించారు. మాత్రలతో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు పడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డా ప్రమోద్ కుమార్, వైద్యులు డా ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులందరూ
ఐక్యమత్యంతో ఉండాలి
మున్నూరు కాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్

జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం): మున్నూరు కాపు సోదరులం దరూ ఏకతాటి పైకి వచ్చి ఐకమత్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవచ్చునని మున్నూరుకాపు సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఏ బూసి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లో ఆ సంఘ నాయకులు ఏ బూసి శ్రీనివాస్ ను శాలువాతో ఘన సన్మానము చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మున్నూరు కాపు కులస్తులను సంఘటితపరిచి ,వారి ఐక్యత కొరకు పాటుపడ తానన్నారు. కుల ఐక్యత అనేది చారిత్రక ,సామాజిక ,రాజకీయ పరంగా చాలా ముఖ్యమైన అంశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి కుమార్, సల్ల రవి,ఏబూసి అజయ్ కుమార్, సల్ల శ్రీనివాస్, ఏ బూసి మహేందర్, ఏ బూసి అన్వేష్, సల్ల మహేష్, ఏ బూసి అభిలాష్, సల్ల శ్రావణ్ కుమార్, ఏ బూసి వినయ్ కుమార్, ఏ బూసి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ రావుల శేషగిరికి
ఆహ్వాన పత్రికలు అందజేత

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి కి శ్రీ మాత యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయం నందు సోమవారం దేవేందర్ నగర్, రావినారాయణ రెడ్డి నగర్ ఫేస్ టు వాస్తవ్యులు శ్రీనివాస్ కుమారుడు వివాహ, శేఖర్ గారి నూతన గృహప్రవేశం ఆహ్వానం పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మురళీకృష్ణ, జగదీశ్ రెడ్డి, భాస్కర్, జోగారావు, హనుమంతు నాయక్, మురళి, రమణ, గోపిందు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రైతులను బలోపేతం చేసే దిశగా పట్టిష్ట చర్యలు.

పి.ఏ.సి.ఎస్ ద్వారా 4 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి

4 నెలల కాలంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ పనులు పూర్తి

సోలార్ పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని,ఆగస్టు11(నినాదం): వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు .సోమవారం మంథని ప్రాంతంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ రవీందర్ రావులతో కలిసి మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వేరు హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో 5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న రెండు గోదాములకు, గుంజపడుగు గ్రామంలో 2 కోట్ల 90 లక్షల రూపాయలతో పీఎం కుసుమ్ ద్వారా ప్యాక్స్ ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో గుంజపడుగు శివారులో పి.ఎం కుసుమ్ క్రింద 3.5 కోట్ల రూపాయలతో 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ శంకుస్థాపన చేసుకుమన్నారు. రైతులను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మన పెద్దపల్లి జిల్లాలో నందీ మేడారం, కాల్వ శ్రీరాంపూర్, అప్పన్న పేట, మంథని ప్రాంతాలలో 1 మెగా వాట్ చొప్పున ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 4 నెలల కాలంలో ఈ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం, గ్రిడ్ కనెక్షన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. చిల్లపల్లి గ్రామంలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములను 7కోట్ల రూపాయలతో చేపట్టామన్నారు. గుంజపడుగు ప్రాంతంలో సహకార బ్యాంక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆర్.బి.ఐకు పంపాలని సూచించారు. సహకార శాఖలో 20 సంవత్సరాల కాలంగా తన వంతు కృషి చేస్తున్న కరీంనగర్ డిసిసిబి చైర్మన్‌కు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే రైతు సోదరులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక పథకా లను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అనుబంధ రంగాలైన గోదాముల నిర్మాణం, కార్యక్రమాల వల్ల రైతులను బలోపేతం చేయడం జరుగు తుందని అన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాల అమలులో స్థానిక ప్రజలుసంపూర్ణ సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న,ఆర్.డి.ఓ. సురేష్, సహకార సంఘ అధ్యక్షులు శ్రీనివాస్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం
ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, ఆగష్టు 11(నినాదం): మండల పరిధిలోని పట్వారిగూడెం, అంకంపాలెం, గండుగులపల్లి, పాఠశాలలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులుజారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణ మందులు విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయ ఎస్సు గల పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత ఎదుగుదల సమస్యలు వస్తాయని ఈ సమస్యలు నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు లేదా

సిరప్ ఇవ్వబడుతుందని చెప్పారు. ఒక సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు సిరప్ రూపంలో ఐదు సంవత్సరాల పైబడిన వారికి మాత్రల రూపంలో ఇస్తారని వివరించారు. ఈ మాత్రలు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి విద్యార్థులకు చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అశ్రద్ధ వహించకూడదన్నారు. వ్యక్తిగత శుభ్రత పాటించడం చేతులు శుభ్రంగా కడుక్కోవడం బూట్లు ధరించడం వంటి అలవాట్లతో నులిపురుగులు రాకుండా తమనితాము కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, దమ్మపేట మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వాసం రాణి, ఎంఈఓ కీసరి లక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, 3 పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, కాంగ్రెస్‌పార్టీనాయకులు లు పాల్గొన్నారు.

మురుగు నీటిలో నడవలేకపోతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
జేఎంసి బిజెపి పశ్చిమ జనరల్ సెక్రటరీ వేల్పుల సన్నీ

జవహర్‌నగర్, ఆగస్టు 11 (నినాదం): ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలకులు ఇందిరమ్మ రాజ్యంలో ఉన్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రభుత్వ పాఠశాలల దీన స్థితికి ఈ చిత్రం అద్దం పడుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పశ్చిమ జనరల్ సెక్రటరీ వేల్పుల సన్నీ ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజులుగా మురుగు నీటిలోనడవలేక కార్పొరేషన్ పరిధిలోని ఫైరింగ్ రేంజ్ దగ్గర ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మురుగునీటిలో నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు బయటికి పోలేక, స్కూల్ టైంలో స్కూలుకు రాలేక సతమ తమవుతున్నారని ఆరోపించారు. గతంవారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి జవహర్ నగర్‌లో చాలా ప్రభుత్వ పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వాన నీరునిల్వతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని ఫైరింగ్ రేంజ్ దగ్గర ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల పరిస్థితి మరీ దయనీయంగా ఉందని స్కూల్ విద్యార్థులు స్కూ లుకు వెళ్లాలంటే డ్రైనేజీ మురుగునీటి నుండే వెళ్లవలసి వస్తుందని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మరుగునీరు, వాన నీటిని వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అసలే వర్షాకాలం ఆపై సీజనల్ వ్యాధులు ప్రభలే కాలం, స్కూల్ విద్యార్థులకు చిన్న పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉండటం వల్ల వ్యాధులు సోకే ప్రమాదం ఉందని తక్షణం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి వాననీరు, మురుగనీరును తొలగించాలని డిమాండ్ చేశారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో డిఎస్పీ తనిఖీ

జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం) జగిత్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సోమవారం జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తనిఖీలు చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన డిఎస్పీ అక్కడి ఆవరణలో పరిశీలన చేసి తదుపరి స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ ఐ మల్లేశం తోపాటు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో చిత్తశుద్ధితో పనిచేయాలని, ట్రాఫిక్ పాయింట్లలో ఎప్పటికప్పుడు జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై నిరంతరం దృష్టి సారించాలని డి ఎస్ పి అన్నారు.

సీఎంఆర్ఎఫ్ఎల్‌వోసి చెక్కులను
పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అల్వాల్, ఆగస్ట్ 11 (నినాదం): మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం ఆర్ ఎఫ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కులు అందజేశారు. కార్య క్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి లబ్ధిదా రుల చేతికి స్వయంగా చెక్కులను అందజేశారు. అల్వాల్ డివిజన్ రంజిత రూ. 1,50,000, వెంకటాపురం డివిజన్ వెంకట దివ్య రూ. 10వేలు, వినాయక్ నగర్ డివిజన్ సుమత రూ. 1,80,000, రమేష్ రూ. 2,20,000 అందుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ , చందు, బాలకృష్ణ, ఎం.ఆర్.శ్రీను, సంపత్ యాదవ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలలో పనులను
పూర్తి చేయండి
ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పుప్పాల భాస్కర్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ గాజుల రామారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 129 సూరారం డివిజన్ కళావతి నగర్ లో హిందూ స్మశాన వాటికలో, మార్కండేయనగర్‌లోని ముస్లిం స్మశాన వాటికలో అసంపూర్తిగా నిలిపివేసిన అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం డిప్యూటీ ఇంజనీర్ విశాలాక్షి ని కలిసి స్మశాన వాటికలో వసతులు లేక చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు పడుతున్న ఇబ్బందులపై క్షుణ్ణంగా వివరించి వసతులను ఏర్పాటు చేసే విషయంలో తక్షణమే చర్య తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఇంజనీర్ విశాలాక్షి మాట్లాడుతూ స్మశానవాటికలు సమీక్షించి కావలసినటువంటి వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చినట్లు పుప్పాల భాస్కర్ పర్యటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి
నులి పురుగుల మాత్రలు వేసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు

జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం): జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్రలు 44 ప్రభుత్వ పాఠశాలలు 56 అంగన్వాడీ కేంద్రాలు,17 ప్రైవేట్ పాఠశాలలు,4 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,3 ప్రైవేటు జూనియర్ కళాశాలలు,1 ప్రభుత్వ డిగ్రీ కళాశాల,2 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజరాబాద్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఆల్బెం డజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. మాత్రలు వేసుకో కుండా ఉన్న పిల్లలకు ఈనెల 18 న వేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

ఈ కార్య క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ బిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య,హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,అడిదెలమోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ రత్నకుమారి,అరుణ, కుసుమ కుమారి సదా నందం మరియు వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

మహబూబాబాద్, ఆగస్ట్ 11 (నినాదం): ఈ రోజు పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పట్టాలను పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. లబ్ధిదారులు తమకు అందిన పట్టాలను సద్వినియోగం చేసుకోవాలని, త్వరలో గృహనిర్మాణానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించబడతాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ గృహ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు..

గణేష్ గడ్డ దేవాలయాన్ని
దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

జిన్నారం ఆగస్టు 11 (నినాదం): శ్రావణ మాసం పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ మాజీ ధర్మకర్తలు, ఈఓ లావణ్యతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం పీఎసిఎస్ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకన్న, రాజు, హరిప్రసాద్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, గ్రామ పుర ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మందు పంపిణి
కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు11,(నినాదం): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 ఏండ్ల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్‌లో కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉప్పల్‌లోని ఎంపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులకు మాత్రలను రజితా పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పరాన్నజీవుల ఇన్ఫెక్షన్ రేటును తగ్గించవచ్చని రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. పేగు పురుగుల నిర్మూలన చేయవచ్చన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1నుండి 19 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు పాఠశాలలు అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్టుగా చెప్పారు. ప్రతి బిడ్డను నులిపురుగుల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ ఎంలు వనమాల, పాఠశాల హెచ్ ఎం.హ్యారిసింగ్ రాథోడ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి,ప్రేమ్, దూద భాస్కర్, విజయ్ అన్వర్, మహంకాళి రాజు, విజయ్ కుమార్,బాకారం అరుణ్, రంగుల శేఖర్ పాల్గొన్నారు.

గాజులరామారం డివిజన్‌లో
హర్ ఘర్ తిరంగు జెండా కార్యక్రమం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేందర్ మోడీ సలహా మేరకు సోమవారం తిరంగు జెండా రాలీ నిర్వహించారు. శివ సాయి హిల్స్, శివాలయం వద్ద నుండి దేవేందర్ నగర్ చౌరస్తా వరకు హర్ ఘర్ తిరంగు జెండా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, స్థానిక నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
12 ఆగస్టు 2025

నులి పురుగులను తరిమేద్దాం: డాక్టర్ శ్వేత

అల్వాల్, ఆగస్టు 11నినాదం న్యూస్): నులిపురుగుల మాత్రలను పంపిణీ చేస్తున్న డాక్టర్ శ్వేత నులి పురుగులను నివారిస్తేనే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని డాక్టర్ శ్వేత అన్నారు. సోమవారం అల్వాల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు ప్రభుత్వ బాలికల పాఠశాలలో చిన్నారులకు నులి పురుగుల మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు నులి పురుగుల మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నర్సులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేందుకు ముందుకు రావాలి : రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేందుకు ముందుకు వచ్చిప్రతి డివిజన్ లో హర్ ఘర్ తిరంగా యాత్ర, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం లింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా కార్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. అన్ని డివిజన్లలో, బూత్ స్థాయిలో తిరంగ యాత్ర విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 10నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్నిజాతీయోత్సాహంతో నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో రాఘవేంద్రరావు, మనీ భూషణ్, నాగుల గౌడ్, ఎల్లేష్, రాధాకృష్ణ,రామరాజు,కేశవులు,స్రవంతి,పద్మ, సరోజ, ఆంజనేయులు, అరవింద్, కిషోర్, లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు విన్నపం

అల్వాల్, ఆగస్ట్ 11(నినాదం న్యూస్): మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మల్కాజ్గిరి నియోజకవర్గం మౌలాలి డివిజన్‌కు చెందిన ఆర్ టి సి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఆర్‌టిసి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ ఓవర్‌ఫ్లో డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీచేశారని కాలనీవాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి కాలనీ హైదర్, అఫ్రోజ్, ఆరీఫ్, బిఆర్ఎస్ నాయకులు గద్వాల వంశీ, ముదిరాజ్, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

రింగ్ రోడ్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి

కీసర, ఆగస్టు 11, (నినాదం): మేడ్చల్ జిల్లా, కీసర పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కీసర ఔటర్ పై పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందిలకు టాటా ఇంట్రా వాహనం ఢీల్లకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు వివరాలు ప్రకారం.. ఘట్కేసర్ నుండి షామీర్పేట్ వైపు వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో ముగ్గురు ఒరిస్సా ప్రాంతానికి చెందిన కూలీలు అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. మృతులు ఒరిస్సా ప్రాంతానికి చెందిన నారాయణ 28 సం", చెక్మోహన్ 24 సం", జైరామ్ 32 సం"ల గుర్తించారు. గాజువాక నుండి సెల్ ఫోన్ టవర్ సామగ్రితో మేడ్చల్ వస్తున్న టాటా ఇంట్రా వాహనం డ్రైవర్ గణేష్ మద్యం మత్తులో వాహనం నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు డ్రైవర్ గణేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శాశ్వత పరిష్కారం దిశగా.. పాపయ్య కాలనీ

జవహర్ నగర్ ముంపు ప్రాంతాలకు భూగర్భ డ్రైనేజీ వేయాలని విజ్ఞప్తి

హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీకి వినతిపత్రం అందజేసిన వజ్రేష్ యాదవ్.

జవహర్ నగర్, ఆగస్టు 11(నినాదం): జవహర్ నగర్ కార్పొరేషన్ లోని దీర్ఘకాలికంగా ముంపు సమస్యను ఎదుర్కొం టున్న పాపయ్యకా లనీ ప్రజల కష్టాలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటుందని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ మేరకు సోమవారం హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండీ అశోక్ రెడ్డికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ తోటకూరవదిలేసి యాదవ్, పరమేశ్వర్ రెడ్డి సోమవారం జలమండలి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన అశోక్ రెడ్డి తక్షణమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలుతీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. పాపయ్య కాలనీలోని ప్రజలు మురుగునీటితో అనారోగ్యానికిగురౌతున్నారని, వర్షపునీరు ఇళ్ళలోకి రావడంతో అవస్థలు ఎదుర్కొంటున్నారని, ఏళ్ళనాటి సమస్యనుఎ రిష్కారం లభిస్తుండటంతో వజ్రేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ లు సంతోషం వ్యక్తం చేశారు. ఔట్లెట్ లేనికారణంగా కాప్రా సర్కిల్, మల్లికార్జున నగరవాసులు మురుగునీరు సమస్యతో ఇబ్బందులు తప్పనున్నాయని, త్వరలోనే పనులు ప్రారంభంకా కానున్నాయని అన్నారు .

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కొలను హనుమంత రెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం) ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధి కోసం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్13 వ, 14వ డివిజన్ కొలన్ నారాయణ రెడ్డి కాల నీ బిఆర్ఎస్ నాయకులు వెంకట రమణారెడ్డి జెట్టి,నరేష్ నల్లూరి, శ్రీనివాసరెడ్డి చిర్ర మిత్ర బృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయ కులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉపేందర్ ముసిని, అప్పారావు గరికిపాటి, పురుషోత్తం కలిమెల, శ్రీనివాసరెడ్డి పింగళి, వెంకటరామి రెడ్డి జెట్టి, రవీందర్ రెడ్డి జెట్టి, నాగరాజు కల్లె, సురేష్ కుక్కల, సీతారామి రెడ్డి జెట్టి, జనార్దన్ రెడ్డి బిజ్జుల, సత్య నారాయణ యాదవ్ దేవరబోయిన, పావం చౌదరి నల్లూరి, సుధీర్ రెడ్డి శానంపూడి, శ్రీధర్ రెడ్డి పోరెడ్డి, శ్రీని వాసరావు అన్నీ, సంతోష్‌రెడ్డి కోయగూర, కైలాష్ మధురాంతకన్, కృష్ణా రాడి టేకుల, శ్రీకాంత్ రేరెడ్డి సూరం, సత్యమారాయుడు కెండపల్లి, జయపాల్‌రెడ్డి పడమటి, విజయ్‌కుమార్ కావూ రు, లక్ష్మణ్ రెడ్డి, నాగి రెడ్డి జొన్నల, వీరారెడ్డి గుత్తికొండ, ప్రవీణ్ రెడ్డి కోడూరు, వీరారెడ్డి దేవరపల్లి, హనుమ ప్రసాద్ వికెఎస్, మునిందర్ రెడ్డి కాంతాల, బద్రీ ప్రసాద్ నక్కిమ, అన్వేష్ గౌడ్, సుదర్శన్ రావు డివి, కృష్ణ కిషోర్ నల్లూరి, సింగరావు నల్లూరి, సుధా చిర్రా, ప్రమీల పెమ్మెత్స, అనంత లక్ష్మి జెట్టి, సుధీంద్ర రాజు పెనుమత్స,శ్రీనివాస్ కొండబతిమి, పెన్మెత్స సుబ్బరాజు, రవి కుమార్ రెడ్డి తీగల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారందరికీ కులం హనుమంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్ర మంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొలన్ జీవన్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు ఇందిరా కడియాల, యశోద, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయించండి

వాటర్ వర్క్స్ జిఎం మాధవిని కలిసిన విజయ భాస్కర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం) : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ డి ఎఫ్ నిధులతో చేపట్టవలసిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి విజయభాస్కర్ రెడ్డి ఐడిపిఎల్ లోని వాటర్ వర్క్స్ జిఎం మాధవిని కలిసి కోరారు. సుభాష్ నగర్ డివిజన్లో ఆయా కాలనీలలో చేపట్టవలసిన నీటి సరఫరా పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల కోసం ఎస్ డి ఎఫ్ పథకంలో 45 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు, టెండర్ ప్రక్రియ సైతం పూర్తి కావడంతో పనులను త్వరితవేత్తను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని విజయభాస్కర్ రెడ్డి జిఎం మాధవికి విన్నవించారు. ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరైన వాటిలో అంజిరెడ్డి బస్తి వాటర్ సరఫరా పైప్ లైన్ కోసం 20 లక్షలు, కృషి కాలనీ లో యూజి డీలో 8 లక్షలు, కృషి కాలనీలో యూజుడీ పనుల కోసం 13 లక్షలు, సుభాష్ నగర్ వసంత టూల్స్ వద్ద యూజుడీ పనులు పూర్తి చేయుటకు నాలుగు లక్షల నిధులు మంజూరై నట్లు మంజూరి పత్రాన్ని విజయభాస్కర్ రెడ్డి జిఎం మాధవికి అందజేశారు. సానుకూ లంగా స్పందించిన జిఎం మాధవి టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో సుభాష్ నగర్ డివి జన్లో చేపట్టవలసిన ఎస్ డి ఎఫ్ పనులను త్వరలోనే ప్రారంభించి పూర్తి చేయిస్తామని అందుకుగాను సంబంధిత అధికారులను ఆమె పిలిచి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి బస్తి ప్రధాన కార్యదర్శి పి గోపాల్, జాయింట్ సెక్రెటరీ కృష్ణంరాజు, సరోజ, రమేష్ పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు చెల్లించాలని సీఐటియు ఆధ్వర్యంలో ధర్నా

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు11 (నినాదం): ఎల్లంపేట, ముడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ కార్మికులకు రెండు నెలల నుండి జీతాలు చెల్లించలేదని సీఐటియు మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్ అన్నారు. అలాగే విలీనమైన గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలు బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన మున్సిపలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలల జీతాలు ఇప్పటికీ రాలేదని తెలిపారు. విలీనమైన గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలు బకాయిగా ఉన్నాయి. మొత్తం ఐదు నెలల జీతాలు ఇవ్వకుండానే వారు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ప్రజావాణి వద్ద అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా ను కలుసుకుని వినతి పత్రం అందజేశారు. ఈ వారంలో మున్సిపల్ జీతాలు చెల్లిస్తామని, గ్రామపంచాయతీ వేతనాలు కూడా త్వరలో అందజేస్తామని హామీ పొందారు. సీఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల జీతాలు చెల్లించకపోవడం సరియైన చర్య కాదని హెచ్చరించారు. ఇలాగే ఉంటే పోరాటం తీవ్రతం పెరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో మున్సిపల్ కార్మికులకు 18,000 రూపాయల జీతాలు ఇచ్చేందుకు హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికీ కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. వెంటనే జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మున్సిపల్ నాయకులు ప్రశాంత్, బిక్షపతి, మల్లయ్య, శీను, అలాగే కార్మికుడు బాల్కొండ తదితరులు పాల్గొన్నారు.

నాగమణి మృతి పార్టీకి తీరని లోటు మాజీ ఎంపీ నామ...

దమ్మపేట, ఆగష్టు 11(నినాదం): మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమనాయ కురాలు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు, పార్టీ వ్యవస్థాపక కార్య కర్త తుతా నాగమణి ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీఖమ్మంమాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు మహిళా కార్యక ర్తలకు మార్గ దర్శకత్వం వహించిన వ్యక్తిగా నాగమణి గుర్తుండి పోతారని ఆయన పేర్కొన్నారు. ఆమె పార్టీ పట్ల చూపిన నిబద్ధత సేవా భావం మరువ లేనిదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముం దుండి కృషి చేసిన స్ఫూర్తిదాయక నాయకురాలిగా ఆమె నిలిచారని గుర్తు చేశారు. ఆమె మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో డిచ్‌పల్లి 7వ బెటాలియన్ 1995 బ్యాచ్ కానిస్టేబుళ్ళ సహకారంతో సోమవారం నిజామాబాదు నగరంలోని గుర్కాబాది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ జిల్లా చైర్ పర్సన్ జిల్కర్ విజయానంద్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు..క్రమశిక్షణతో జీవితం లో దేనినైనా సాదించవచ్చన్నారు.డిచ్‌పల్లి ఏడవ పోలీసు బెటాలియన్ 1995 బ్యాచ్ కానిస్టేబుళ్ళు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష, కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, పి.రాఘవేందర్, డిచ్‌పల్లి ఏడవ బెటాలియన్ 1995 బ్యాచ్ కానిస్టేబుళ్లు గుత్పే కిరణ్, కైలాస్ పవర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నయ్య స్వామి ,ఉపాధ్యాయురాలు శ్రీవాణి,లయన్స్ ప్రతినిధులు లావణ్య, జిల్కర్ నయన్ పాల్గొన్నారు.

13న నిరసన చేపడతాం

గుండాల,ఆగస్టు 11 (నినాదం): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని మండల కేంద్రంలో సోమవారం గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నల్ల చట్టాలను రద్దు చేసినట్టు నటిస్తూ వెనక నుండి పెనుబారాన్ని మోపే విధంగా కుట్రలు చేస్తున్నారని అన్నారు. ట్రంప్ వేస్తున్న పన్నులకు మద్ద తిస్తూ ఆ పన్నుల ద్వారా రైతులకు భారం పడుతున్న మోడీ ప్రభుత్వం ఏ మా త్రం పట్టించుకోవడంలేదన్నారు.రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నం దుకు ఈనెల 13న జిల్లా కమిటీల పిలుపు మేరకు. ప్రతి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆ పార్టీల అనుబంధ సంఘాల కార్యకర్తలతో నిరసన కార్యక్రమాన్ని చేస్తున్నామని అన్నారు. అఖిలపక్షం నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.రైతు పక్షాన జరిగే ఈ కార్యక్రమానికి రైతాంగం తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి నరేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, సిపిఐ సహాయ కార్యదర్శి గడ్డం శ్రీను, న్యూ డెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, మానాల ఉపేందర్, ఈసం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, మాస్ లైన్ నాయకులు తెల్లం రాజు, పునెం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు సుమన్ జన్మదిన వేడుకలు

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) : ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పలువురు ప్రముఖులతో పాటు టీఎన్జీవో బాధ్యులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు భారీగా తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్జీ వో జిల్లా సంఘం ఆధ్వర్యంలో సుమన్ కు శాలువ, గజమాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించారు. అనంతరం డిచ్ పల్లిలోని మానవత సదన్ లో చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, దినేష్ బాబు, అన్ని యూనిట్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం, నియోజకవర్గం

అభివృద్ధే ధ్యేయం

పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి కాలనీ, రైల్ విహార్, పాపిరెడ్డి కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, మారుతి నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్ 2, శిల్ప గార్డెన్, వెంకటేశ్వర నగర్, క్యామ్లెట్ లే ఔట్, మసీదు బండ సీఎంసీ లే ఔట్, ఇందిరా నగర్ కాలనీలలో రూ. 15 కోట్ల 83 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు, వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని అన్నారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం గాంధీ పాపిరెడ్డి కాలనీ ముఖద్వారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాగారంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ యాత్ర

కీసర, ఆగస్టు 11, (నినాదం): రాష్ట్ర, జిల్లా పార్టీ సూచనల మేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ యాత్ర మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. దేశభక్తిని, జాతీయత భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ ర్యాలీ ఏర్పాటు చేయబడిందని, ప్రతిఒక్కరు దేశభక్తితో ఉత్సాహంతో ఈ ర్యాలీలో పాల్గొన్నారు అని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ ర్యాలీ ప్రారంభ స్థలం నాగారం శ్రీ చైతన్య స్కూల్ నుండి మొదలు నాగారం మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిజి శ్రీను, ప్రతినిధులు, సీనియర్ నాయకులు,రాష్ట్ర, జిల్లా, మున్సిపాలిటీ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షులు, వివిధ కాలనీ అసోసియేషన్లు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కాలనీవాసులు, భారత దేశ త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తూ, దేశభక్తి భావాన్ని మరింత బలపరచేల ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని చాటి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు పలుకుతూ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.

ఆర్టీసీ డ్రైవర్ల అత్యుత్సాహం.. ఆందోళనలో ప్రయాణికులు

జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం): సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయండి అదే మీకు క్షేమం అని ఒకవైపు అధికారులు ప్రజాప్రతినిధులు తెలియజేస్తున్నప్పటికీ కొంతమంది డ్రైవర్ల అత్యుత్సాహం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై అధిక స్పీడుతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఆందోళన చెందే విధంగా ఒకేసారి మూడు బస్సులు ఓవర్ టేప్ చేస్తూ ప్రయాణం చేసిన ఘటన జమ్మికుంట హుజురాబాద్ మధ్యలో చోటు చేసుకుంది.జమ్మికుంట పట్టణం నుండి హుజురాబాద్‌కు వెళ్లేమూడు ఆర్టీసీ బస్సులలో ప్రయా ణికులు ఉన్నప్పటికీ డ్రైవర్లు అతివేగంతో ఒకదానితో ఒకటి పోటీ పడుతూ రోడ్డుపై ఉన్న మిగతా ప్రయాణికులు భయాందోళన చెందే విధంగా ఓవర్టేక్ చేసేందుకు సిద్ధపడ్డారు. ఆ బస్సులలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు గమ్యం చేరుకోక ముందే బస్సు నుంచి దిగిప